# బి ఆర్ఎస్ నాయకులు పురుషోత్తం జన్మదిన వేడుకలు



కూకట్ పల్లీ అక్టోబర్ 08 (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లీ నియోజకవర్గం

బి ఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లీ సోషల్ మీడియా దిండిగల పురుషోత్తం జన్మదినం సందర్భంగా బుధవారం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల .సతీష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిసారు ఈ సందర్భంగా కార్పొరేటర్ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, కోఆర్డినేటర్ సురేందర్ నాయుడు, రవీందర్ రెడ్డి, బాగయ్య, కర్ణాకర్, పాల్గొనడం జరిగింది.

# మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన గిర్మాపూర్ గ్రామస్తులు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ నుండి లైబ్రరీ వరకు రోడ్డు పూర్తి కాకపోవడంతో ఆర్టీసీ బస్సులు గిర్మాపూర్ గ్రామానికి రాకపోవడంవల్ల గత కొంతకాలంగా గిర్మాపూర్ ప్రజలు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, హౌసింగ్ బోర్డ్ రోడ్డు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు గిర్మాపూర్ గ్రామస్తులు మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.

.బుధవారం కుత్బుల్లాపూర్ మున్సిపాలిటి మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చిప్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మాజీ మంత్రివర్యులు పట్నం మహేందర్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి , సోమన్న శ్రీధర్ రెడ్డి, గణేష్, ఎండి జాకీర్ , పెరికె శివ, సంతోష్ కుమార్ ముదిరాజ్, ఎండి లాయక్, మైసిగారి శ్రీనివాస్, రషీద్, కృష్ణ గౌడ్, కొలన్ బల్ రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు

# ఆధార్ సెంటర్ లో అడ్డగోలు వసూళ్లు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ పట్టణంలోని ఆధార్ కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుడు శంకర్ ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు బాధితులు తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కన్నయ్య లాల్ తన కోడలు పీనా కొత్త ఆధార్ కార్డు కోసం జనవరి 16వ తేదీన అప్లికేషన్ ఇవ్వగా ప్రభుత్వ రుసుము కంటే అదనంగా రూ. 10 వేలు తీసుకున్నాడని తెలిపారు. నిర్వాహకుడి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. ఈ విషయమై తహసిల్దార్ భూపాల్ ను సంప్రదించగా, ఫిర్యాదు వచ్చిందని, ఈ డిస్టిక్ మేనేజర్ కు లెటర్ రాస్తున్నామని తెలిపారు.

# నాయి బ్రాహ్మణ అలై బలయి కార్యక్రమనికి హాజరైనా ఎంపీ ఈటెల రాజేందర్

కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్

మేడ్చల్ జిల్లా షామీర్పేట్ మండల జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అలైబలై కార్యక్రమానికి స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమనికి వివిధ మండలలు, మరియు మున్సిపల్ నాయి బ్రాహ్మణ సోదరులు అందరూ పాల్గొనడం జరిగింది.మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సత్యం నాయి శామీర్పేట్ మండల అధ్యక్షుడు బి గోపాల్ నా, నాగారం మున్సిపల్ సలహాదారులు పులకుర్తి సంపత్ కుమార్ ఈ అలైబలై కార్యక్రమనికి హాజరుకావడం జరిగింది.





# తెలంగాణ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**వైద్య శాఖ నిబంధనలు ఉల్లంగిస్తున్న ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి**

**ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లలో తనికీలు నిర్వహించాలి**

**క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు ప్రకారం ఏ వ్యాధి నిర్ధారణ పరీక్షకు ఎంత డబ్బు తీసుకోవాలో పెద్ద అక్షరాలతో డిస్ ప్లే బోర్డు లో ప్రదర్శించాలి**

**ప్రజా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్. పుష్ప కు ఏఐవైఎఫ్ బృందం వినతి**






కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/


మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ .. రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలు ఉల్లంగిస్తున్న ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని, డయాగ్నొస్టిక్ సెంటర్లు డిస్ ప్లే బోర్డ్ లలో వ్యాధి నిర్ధారణ పరీక్షల రేట్లను పొందుపరిచేలా ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కోఠి లోని ప్రజా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్. పుష్ప కు వినతిపత్రం అందజేశారుఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అనుమతుల్లేకుండానే రోగ నిర్ధారణ కేంద్రాల నిర్వహణ,కనీస జాగ్రత్తలు పాటించకుండానే నమూనాల సేకరణ చేస్తున్నారన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు ప్రకారం ఏ వ్యాధి నిర్ధారణ పరీక్షకు ఎంత డబ్బు తీసుకోవాలో పెద్ద అక్షరాలతో ప్రదర్శించాలన్నారు. అలాంటివి ఎక్కడా జరగడం లేదన్నారు.నిబంధనల ప్రకారం రక్త, మూత్ర, మల పరీక్షల ఫలితాలను పాథాలజిస్ట్ గానీ, మైక్రో బయాలజిస్ట్ గానీ పరీక్షించి ఫలితాలు ఇవ్వాలి. కొన్ని ల్యాబ్లు అలాంటి నిబంధనలేవీ పాటించడం లేదని ధ్వజమెత్తారు. డియాగ్నస్టిక్ సెంటర్లు పేషంట్ లకు నిర్వహిస్తున్న రోగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించిన నగదు వివరాలను సూచిక బోర్డ్ లలో పెట్టకుండా, అధిక ధరలు వసూళ్లు చేస్తున్నారని, అదే విధంగా పరీక్షల అనంతరం పేషెంట్ లకు తప్పుడు రిపోర్టుల ద్వారా సామాన్యులను భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. అనుభవం లేని వైద్యులు ఆపరేషన్లు చేయడం, ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని అవగాహన లేమితో వైద్యం చేస్తున్నారని, ఇలా చేయడం వల్ల వేలల్లో బిల్లులు వేయడం పట్ల సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. లేని వ్యాధికి చికిత్సను పొందుతూ మానసికంగా, శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లు మరియు ఆసుపత్రి యాజమాన్యాల మధ్య లోపాయికారి ఒప్పందం చేసుకొని కమిషన్లకు కక్కుర్తి పడి సామాన్య జనాల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద బ్రాండ్లతో చెలామణీ అవుతూ, కేవలం ఒక బ్రాంచ్ కు అనుమతులు పొంది పదుల సంఖ్యలో డియాగ్నోస్ సెంటర్లను ఏర్పాటు చేశారని, అన్ని డయాగ్నోసిస్ సెంటర్లు ఒకే రకమైన రిపోర్ట్ లను పేషంట్ లకు ఇస్తున్నపుడు, డియాగ్నోస్ సెంటర్ల ఛార్జస్ లలో ఎందుకు వ్యత్యాసాలు ఎందుకు ఉంటాయో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. డయాగ్నొస్టిక్ సెంటర్ల ధన దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతుందన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లు డిస్ ప్లే బోర్డ్ లలో వ్యాధి నిర్ధారణ పరీక్షల రేట్లను పొందుపరిచేలా ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేయాలని, లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డయాగ్నొస్టిక్ సెంటర్ల ముందు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలకృష్ణ, కాంపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# (2,0760) కోట్ల నిధులను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపినా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కప్రామండలం వాస్తవ తెలంగాణ న్యూస్

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం (2,0760) కోట్ల నిధులను మంజూరు చేసినందుకు హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండి అశోక్ రెడ్డి కి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.చర్లపల్లి డివిజన్లోని లక్ష్మీ నగర్, బి.యన్.రెడ్డి ,చక్రిపురం నేతాజీ నగర్, సోనియా గాంధీ నగర్, విద్య మారుతి కాలనీ, భరత్ నగర్, కుషాయిగూడ, నాగార్జున కాలనీ, హనుమాన్ కాలనీ, వెంకట్ రెడ్డి నగర్ ,చర్లపల్లి ,నేతాజీ నగర్, బి.యన్.రెడ్డి.పైన పేర్కొన్న కాలనీలలో వెంటనే పనులు ప్రారంభించాలని జిఎం సంతోష్ ని ఎండి అశోక్ రెడ్డి ఆదేశించారు.చర్లపల్లి లో మొన్న భారీ వర్షానికి ముంపుకు గురైన ప్రాంతాలుమీనాక్షి నగర్, శుభోదయం నగర్ , ఫుకత్ నగర్, కుషాయిగూడ ,లక్ష్మీనరసింహ కాలనీ ,కృష? రెడ్డి నగర్ లేనిటు ,డాక్టర్స్ కాలనీ ,లోకమాత కాలనీ ఈ కాలనీల పరిస్థితులను స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి వివరించారు.అశోక్ రెడ్డి స్పందిస్తూ జిఎం సంతోష్ కి ఈ కాలనీలకు కూడా శాంక్షన్ ఇచ్చిన కాలనీలతో ప్రతి కాలనీ లో పనులు స్టార్ట్ చేయాలని ఎండి ఆదేశించారు.పనులలో జాప్యం జరుగుతుందని చాలా ఆలస్యం అవుతున్నదని వర్షాల కారణంగా ప్రజలు ఇక్కట్లకు గురి అవుతున్నారని తొందరగా పనులు చేపట్టాలని కార్పొరేటర్ శ్రీదేవి కోరారు.ఎస్సీ,ఎస్టీ,సబ్ ప్లాన్ కింద శ్రీక ృషా?రెడ్డి నగర్ యుజిడి కోసం (25 )లక్షలు రూపాయల కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సాంక్షన్ చేయించారు





# నేటి నుండి శంకర్ పల్లి మండల ఎంపిటిసి, జడ్పిటిసి నామినేషన్ల స్వీకరణ

**- శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్**





శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్

శంకర్ పల్లి మండలంలోని ఎంపీటీసీ స్థానాలకు, జడ్పిటిసి స్థానానికి నామినేషన్ల స్వీకరణ నేటి నుండి జరుగుతుందని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రం ఐదు వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు వస్తున్నందున మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల, అధికారుల సమావేశం నిర్వహించారు. ఎన్నికలు వస్తున్నందున ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా మసులుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా ఉండేటట్లు అధికారులు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేందర్, మండల ప్రత్యేక అధికారి, ఎంపీ ఓ గిరిరాజు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిగూడా స్మశానవాటికకు రూ. 85లక్షల పనులు.. ప్రారంభించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి

**- మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు... ఎల్లారెడ్డి గూడ ప్రజలు**



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిలిరూ. 85లక్షలలి వ్యయంతో ఎల్లారెడ్డిగూడా స్మశానవాటిక అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు.
ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ– ఎన్నో ఏళు గా అభివృద్ధికి నోచుకోని స్థానిక ఎల్లారెడ్డిగూడ స్మశానవాటిక అభివృద్ధి పనులకు రూ. 85లక్షల వ్యయంతో ఈరోజు భూమిపూజ చేశామన్నారు. అతి పురాతన స్థానిక స్మశానవాటిక గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అధ్వానంగా తయారైందని, ఎల్లారెడ్డిగూడ వాసులు–డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు తన దృష్టికి తీసుకురావడంతో, తాను స్వయంగా పర్యటించి, స్మశానవటికను అభివృద్ధి చేస్తానని ఎల్లారెడ్డిగూడ వాసులకు హామీ ఇచ్చి, ఈరోజు అభివృద్ధి పనులు అనగా నూతన బర్నింగ్ ప్లాటుఫారంలు, వెయిటింగ్ హాల్, స్నానపు గదులు, అంతర్గత రోడ్లు, మూత్ర శాలలు, నూతన పవర్ బోర్ మరియు మొక్కలతో సుందరీకరణ వంటి పనులకు భూమిపూజ చేసి ఇచ్చిన హామీ నెరవేర్చబోతున్నామన్నారు. కాప్రా డివిజన్ అభివృద్ధికి తనకు వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ఈ స్మశానవాటిక సమస్యను తెలపగా, సమస్య పరిష్కరించుటకు పూర్తి సహకారం అందించారన్నారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికై పాటుపడుతున్నానన్నారు.ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లి కొబ్బనూరి నాగశేషులి మాట్లాడుతూ– గత అసమర్థ పాలకుల నిర్లక్ష్యంతో తాము ఎన్నోమార్లు అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కానీ తమ ఎల్లారెడ్డిగూడ స్మశాన వాటిక అభివృద్ధి పనులు ఈరోజు డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి చేతులమీదుగా ప్రారంభమవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమస్యతో పాటు ఎల్లారెడ్డిగూడా అభివృద్ధి విషయమై తమ గ్రామవాసులతో కలిసి కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు స్పందించి స్వయంగా పర్యటించి, ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, భారీ నిధులతో అనగా రూ 85లక్షలతో ఎల్లారెడ్డి గూడా స్మశానవాటిక అభివృద్ధి– సుందరీకరణ పనులు ఈరోజు ప్రారంభించగా, రూ. 1కోటి 80లక్షల వ్యయంతో ఎల్లారెడ్డిగూడ–కాప్రా ప్రధాన రహదారి భూగర్భ బాక్స్ డ్రైనేజి అభివృద్ధి పనులు ఇప్పటికి ప్రారంభమై పురోగతిలో ఉన్నాయని, ఎల్లారెడ్డిగూడ నుండి తాళ్లబాయి వరకు భూగర్భ డ్రైనేజి పనులకు రూ.30లక్షల నిధులు మంజూరు చేయించారాని అతీత్వరలో పనులు ప్రారంభమౌతుండడంతో గ్రామవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి మరియు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యుటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ సూరజ్, ఎల్లారెడ్డిగూడ గ్రామవాసులు సత్తిరెడ్డి, యం మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, విఠల్, సత్యం, బ్యాగరి నర్సింగ్ రావ్, కావలి బాలయ్య, శ్రీశైలం, రఘునందన్ రెడ్డి మరియు మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, జిల్లా ఏ ఎం సి డైరెక్టర్ పూర్ణయాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్,శ్రీధర్ రెడ్డి,ఉప్పల వినోద్ కుమార్, తోటకూర శ్రీకాంత్, మురళి, పడమటి మల్లారెడ్డి, బాబురావ్, నరేందర్ గౌడ్, తన్నీరు

# నాగారం,దమ్మాయిగుడా మెయిన్ రోడ్డు గుంతల మాయం.

**- మెయిన్ చౌరస్తా లలోనే అతుకులు గతుకులు.. తీవ్ర అసంతృప్తి లో ప్రజలు.**
**- రోడ్డు గుండా వెళ్తే బండ్లు రిపేర్ షెడ్డుకూ, మనుషులు హాస్పిటల్ కు.**



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా నాగారం,దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో మెయిన్ రోడ్డు పై ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు. మౌలిక సదుపాయాలలో రోడ్డు రవాణా ఒకటి . కానీ ఈ రెండు మున్సిపాలిటీ కమిషనర్లు రోడ్డు విషయం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు అని వాపోతున్నారు. నాగారం,దమ్మాయిగూడ మున్సిపాలిటీలలో జనాభా పరంగా, ఆర్థికంగా అభివృద్ధి లో ముందుంది.రాకపోకలు తో ఈ రోడ్డు ఎప్పుడూ రద్దీ ఎక్కువగా ఉంటుంది.హాస్పిటల్, స్కూల్స్, చిన్నా ,చితకా వ్యాపారస్తులతో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. మరియు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో ప్రత్యేకమైన మున్సిపాలిటీలు ఈ నాగారం,దమ్మాయిగుడా. వాణిజ్య, రెవెన్యూ పరంగా ముందున్నా ఈ మున్సిపాలిటీ లకు ముఖ్యమైన మెయిన్ రోడ్డు లో గతుకులు,అతుకులు, రోడ్డు మధ్యలో గుంతలతో ప్రమాదకరంగా నాగారం,దమ్మాయిగూడ మెయిన్ రోడ్డు మారింది.అదమరిచి డ్రైవింగ్ చేస్తే, ద్విచక్ర వాహనాలు దారులు ప్రమాదల బారినా పడటం ఖాయమని ప్రజలు భయాందోళనలో ఉన్నారు. ఇప్పటికైనా ఈ రెండు మున్సిపాలిటీ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధా చూపి ఈ మెయిన్ రోడ్డు పూర్తిగా., తార్ రోడ్డు వేయించాలని కోరుతున్నారు.

# కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- తండ్రికి తగ్గ తనయుడు**
**- కొలన్ తరుణ్ రెడ్డి**








**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
.బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాంపేట్ ఆపద్బాంధవుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు అతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వరి వృద్ధుల అనాథ ఆశ్రమం నందు ఎం శ్రీనివాస్ (ఆటో) ఆధ్వర్యంలో కే ఎస్ ఆర్ తనయుడు కొలన్ తరుణ్ రెడ్డి మరియు మన్నే మహేష్ యాదవ్ అన్నదాన కార్యక్రమములో పాల్గొని వారి యోగ క్షేమాలు తెలుసుకొని. వారి చేతుల మీదుగా వృద్ధులకు అన్నం వడ్డించడం జరిగింది. తండ్రికి తగ్గ తనయుడుగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో గౌస్, సురేష్ నాయక్, ప్రసాద్ గౌడ్, బాలకృష్ణ, సుధాకర్, మిర్చి, భూషణం, మధు, గోపాల్, సత్యవతి, వరలక్ష్మి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కే ఎస్ ఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల తనిఖీలు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్ లో శివాజీ విగ్రహం వద్ద పోలీసులు బుధవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఏసీపీ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో వాహనాలు, పరిసరాలను తనిఖీ చేశారు. కేఎల్ఆర్ లో దుకాణాలు, హెూటల్ ముందు అడ్డగోలుగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. ఇష్టానుసారంగా పార్కింగ్ చేయొద్దని వాహనదారులకు పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐ కిరణ్, ఎస్సై శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జయశంకర్ విగ్రహం వద్ద రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయడమే గాక రోడ్డు మీద వాహనాలు పార్కింగ్ చేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది అవుతుంది. జయశంకర్ విగ్రహం వద్ద కూడా ఇష్టానుసారంగా పార్కింగ్ చేయకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మార్పు దిశగా మల్లాపూర్. అభివృద్ధి దిశగా పని చేయాలి. పరమేశ్వర్ రెడ్డి





**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో మల్లాపూర్ డివిజన్ లో ని అన్నపూర్ణ కాలనీ రోడ్డు 7 కు నూతన డ్రైనేజ్ లైన్ కు సుమారు 820000 మంజూరు అయినా సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతురి రాజు గౌడ్, మెరుపుల బాలరాజ్ పార్వతాలు ,ముజీబ్ జానీ భాయ్, సురేష్ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి ,జోష్ ,ఫసీదుదెన్, మనోహర్ ,ఉపేందర్ రెడ్డి, కయిూమ్, శైలజ సోనీ, ఇంతయాజ్ ,లావణ్య, జయంతి, సమీర్ ,మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# టీఆర్టీఎఫ్ మాడ్గులపల్లి మండల శాఖ ఎన్నిక




**రామగిరి, అక్టోబర్ 08 :** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (%u=ఖీ%) మాడ్గులపల్లి మండల శాఖ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.కరుణాకర్, కొమరాజు జగన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్ధన్, తరాల పరమేశ్ యాదవ్ తెలిపారు. బుధవారం టీఆర్టీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన మాడ్గులపల్లి మండల శాఖ సమావేశంలో వారికి నియామకపత్రం అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్లో హైదరాబాద్ లో జరుగనున్న టీఆర్టీఎఫ్ 80 వసంతాల విద్యా సదస్సులో జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. 80 వసంతాల విద్యా సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు తంతెనపల్లి సైదులు, జిల్లా గౌరవాధ్యక్షుడు నంద్యాల మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు దొడ్డేని సాయిబాబు, బెజవాడ సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి నాళ్ల వెంకటేశ్వర్లు, కట్టంగూర్ మండల అధ్యక్షుడు చిట్టబోయిన లింగయ్య, నార్కెట్పల్లి మండల అధ్యక్షుడు కె.శేషగిరి, నల్లగొండ మండల అధ్యక్షుడు వడ్లకొండ సోమనర్సయ్య, దగ్గు రవి, మాంద్ర శివప్రసాద్

# షిరిడి సాయిబాబా ని దర్శించుకున్న మండల బిజెపి నాయకులు



**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలనికి చెందిన బిజెపి నాయకులు మహారాష్ట్రలోని షిరిడి సాయిబాబా క్షేత్రాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు, షిరిడి బాబాని సందర్శించిన వారు కళ్ళకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మెదక్ జిల్లా కార్యదర్శి భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్,అనిల్, కిరణ్ లు పాల్గొన్నారు

